పల్లవి : వెన్నెలైనా చీకటైనా చేరువైనా దూరమైనా నీతోనే జీవితము నీ ప్రేమే శాశ్వతము

ఏ జన్మదో ఈ బంధము (2) నింగి నేల సాక్ష్యాలు (2) ప్రేమకు మనమే తీరాలు॥

॥వెన్నెలైనా చీకటైనా చేరువైనా దూరమైనా నీతోనే జీవితము నీ ప్రేమే శాశ్వతము॥

చరణం : జ్ఞాపకమేదో నీడల్లో తారాడే - స్వప్నాలేవో నీ కళ్లు దోగాడే

కౌగిలింతలోన గాలి ఆడకూడదు - చుక్కలైన నిన్ను నన్ను చూడకూడదు

నీ సర్వము నాదైనది...

నేను దేహమల్లే నీవు ప్రాణమల్లే ఏకమైన రాసలీలలోనా॥

॥వెన్నెలైనా చీకటైనా చేరువైనా దూరమైనా నీతోనే జీవితము నీ ప్రేమే శాశ్వతము॥

చరణం : అంతంలేని ఈ రాగబంధంలో - అంచున నిలిచి నీవైపే చూస్తున్నా

పున్నమింట కట్టుకున్న పూలడోలలు - ఎన్నడింక చెప్పవమ్మ బారసాలలు

ఆ ముద్దులే మూడైనవి...

బాలచంద్రుడొస్తే నూలు పోగులిస్తా ఇంటిదీపమాయె జంట ప్రేమ

వెన్నెలైనా చీకటైనా చేరువైనా దూరమైనా నీతోనే జీవితము నీ ప్రేమే శాశ్వతము

ఏ జన్మదో ఈ బంధము (2) నింగి నేల సాక్ష్యాలు (2) ప్రేమకు మనమే తీరాలు॥

www.telugulyrics.org



Contributed By: Prabhudas Musalikuppa